Visit us @ http://epaper.suryaa.com

సూర్య
ప్రతి దినపత్రిక
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

ఆదివారం, 21
జూలై 2024, పేజీలు : 04

## విలేకరులు కావలెను.

17 సంవత్సరాలుగా పాఠకుల మన్ననలు పొందుతున్న సూర్య దిన పత్రికలో పని చేయుటకు నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల వారీగా నిజాయితీ, నిబద్ధత కలిగిన విలేకరులు కావలెను.

సంప్రదించండి....
72070 10600
98491 10524
www.suryaakmrnzb@gmail.com

## వర్షంలోనూ..విధులు నిర్వహిస్తూ...

**విద్యుత్ పోల్ పై ఎక్కి మరమ్మత్తు నిర్వహించిన సిబ్బంది ని అభినందించిన డి ఈ గణేష్.**

ఎల్లారెడ్డి, జూలై 20, సూర్య మేజర్ న్యూస్

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో శనివారం కురిసిన వర్షానికి విద్యుత్తు అంతరాయం ఏర్పడగా వాటిని గుర్తించి తమ సిబ్బందితో కలిసి మరమ్మత్తులు నిర్వహించినట్లు విద్యుత్ డీ ఈ గణేష్ తెలిపారు. విద్యుత్ ఫీడర్ల ద్వారా సరఫరా అయ్యే క్రమంలో తలెత్తిన సాంకేతిక లోపంతో పట్టణంలోని బీసీ కాలనీ, న్యూ ఆబాది సోమర్పెట్ బేస్, కల్యాణి బేస్, సాతెల్లి బేస్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా కు అంతరాయం తలెత్తింది. దింతో స్పందించిన విద్యుత్ డి ఈ గణేష్ సిబ్బంది కి అలెర్ట్ చెయ్యడం తో విద్యుత్ అధికారులు పట్టణ శివారులోని వ్యవసాయ పొలం లో కరెంట్ స్తంభం పై



ఎక్కి రెండున్నర గంటల పాటు శ్రమించి వర్షం లోనూ మరమ్మత్తులు నిర్వహించి యధావిధిగా కరెంటు సరఫరాను విని యోగదారులకు అందించినట్లు తెలిపారు. ఒక వైపు వర్షం కురుస్తున్న వర్షానికి లెక్క చెయ్య కుండా మరమత్తులు నిర్వహించిన విద్యుత్ సిబ్బందిని అభినందించారు. ఆయన మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న క్రమంలో విద్యుత్తు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

## సైబర్ నేరస్థులతో జాగ్రత్తగా ఉండాలి

### ఎస్సై సంపత్

రాజంపేట, జూలై 20, సూర్య మేజర్ న్యూస్



సైబర్ నేరస్తులతో జాగ్రత్తగా ఉండాలని రాజంపేట ఎస్సై సంపత్ ప్రజలకు సూచించారు. రైతుల రుణమాఫీ కావడంతో సైబర్ నేరస్తులు 'ఏపీకే' ఫైల్స్ పేరిట రైతుల రుణం మాఫీ అయ్యిందని వాట్సప్ ద్వారా మెసేజ్లు పంపుతున్నారని, వాటిని ఎవరూ కూడా ఓపెన్ చేయవద్దని సూచించారు. బ్యాంకు అధికారులమని మెసేజ్లు చేస్తున్నారని, ఎలాంటి సమాచారం నమ్మవద్దని అన్నారు. ఎవరైనా మోసపోతే వెంటనే 1930 నంబరుకు ఫోన్ చేయాలని అన్నారు.

# సకాలంలో రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే..

## మంత్రి జూపల్లి కృష్ణారావు





కామారెడ్డి బ్యూరో, సూర్య మేజర్ న్యూస్, జూలై 20

రైతు రుణమాఫీ సంబరాల్లో భాగంగా శనివారం కామారెడ్డి జిల్లా బిక్కునూరు మండల కేంద్రంలో రైతు వేదికలో సాంస్కృతిక పర్యాటక శాఖ మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఇతర ప్రజా ప్రతినిధులు, రైతులు వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు. గతంలో వరంగల్ సభలో రైతు డిక్లరేషన్ లో రాహుల్ గాంధీ ఇచ్చిన మాటకు కట్టుబడి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి సకాలంలో రైతులకు రూపాయలు రెండు లక్షలు లోపు రైతు రుణమాఫీ చేశారని అన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడు నెలల్లోనే 6 గ్యారంటీలను అమలు చేశామని తెలిపారు. ఎన్ని ఒడుదొడుకులు ఎదురైనా ప్రజల ఆకాంక్షల కనుగుణంగా ప్రజలే కేంద్ర బిందువుగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం ప్రాజెక్టుల పేరుతో ప్రభుత్వ సొమ్మును కాంట్రాక్టర్లకు దోచి పెట్టారని ధ్వజమెత్తారు విద్య వైద్య రంగాన్ని అధ్వాన్నంగా తయారు చేశారని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు ఎక్కువ సమయం కేటాయించి కేటాయించాలని వారిపట్ల మర్యాదగా నడుచు కోవాలని అధికారులకు హితవు పలికారు. ప్రజా ఫిర్యాదులను పెండింగ్లో పెట్టరాదని వారం పది రోజుల్లో వాటిని పరిష్కరిం చాలని స్పష్టం చేశారు .కామారెడ్డి జిల్లాలో కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా చేపట్టిన లో ప్యాకేజీల పెండింగ్ పనులను పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.అనంతరం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన కొత్తలో ఆహార సంక్షోభం నుండి ఆనాటి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ ప్రవేశపెట్టిన కార్యక్రమాల ద్వారా గట్టెక్కామని ఆధునిక దేవాలయాలుగా పిలుచుకునే పోచంపాడు నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి ఆంధ్ర తెలంగాణ ఘారంగా మారిందని బ్యాంకుల జాతీయకరణ ద్వారా సామాన్య ప్రజలను గానికి కూడా బ్యాంకుల ద్వారా రుణాలు పొందే అవకాశం లభించిందని సోనియాగాంధీ వలన తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని రాహుల్ గాంధీ ప్రకటించినట్లు ఈనాడు రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ జరిగిందని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల కాలంలోనే రెండు లక్షల రుణమాఫీ చేయడం పాటు ఆరు ప్రభుత్వ గ్యారంటీలను నెరవేర్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందన్నారు ఎవరు ఎన్ని పుకార్లు చెప్పినా నమ్మవద్దని రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ జరుగుతుందని ఎవరికైనా ఇబ్బంది ఉంటే వ్యవసాయ శాఖ అధికారులు సంప్రదించాలని అన్నారూ. జిల్లాలో 356,000 ఎకరాలకు సాగునీరు అందించేందుకు ఉద్దేశించిన ప్రాణహిత చేవెళ్ల పథకం కాళేశ్వరం గా మారిన తర్వాత పనులు ముందుకు సాగడం లేదన్నారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ జిల్లాల్లో మొదటి విడతగా లక్ష రూపాయల రుణమాఫీ 49 వేల 541 మంది రైతులకు 235 కోట్ల 61 లక్షల రుణమాఫీ చేయడం జరిగిందని అన్నారు ఏదైనా సాంకేతిక కారణాలతో రుణమాఫీ జాబితాలో లేని రైతు లు వ్యవసాయ శాఖ అధికారులను గాని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ 72888 94616 వరకు సంప్రదించాలని కోరారు. అనంతరం రైతు వేదిక ఆవరణలోమొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సింధు శర్మ జిల్లా అటవీశాఖ అధికారిని నిఖిత కామారెడ్డి ఆర్డీవో రంగనాథ చారి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి భాగ్యలక్ష్మి స్థానిక ఎమ్మార్వో ప్రజాప్రతినిధులు అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ఈ పంచాయతీ కంప్యూటర్ల

### రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా అనిల్ కుమార్

ఎల్లారెడ్డి, జూలై 20, సూర్య మేజర్ న్యూస్

తెలంగాణ ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సందీప్ ఆధ్వర్యంలో ఆయా జిల్లాల్లో ఉపాధ్యక్షులు, అధ్యక్షుల సమక్షంలో రాష్ట్ర ఉపాధ్య



క్షుడిగా ఏ అనిల్ కుమార్ ను శుక్ర వారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఒక ప్రకటన లో తెలిపారు, ఈ కార్య క్రమంలో రాష్ట్ర జనరల్ సెక్రెటరీ సంధ్య, అన్ని జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నట్లు తెలిపారు.

# కోతుల బెడద తగ్గేదెలా...?

- మనుషుల మీదికి దాడులు చేస్తున్న మర్కటాలు.
- ఆసుపత్రి పాలవుతున్న జనాలు.





**ఎల్లారెడ్డి, జూలై 20, సూర్య మేజర్ న్యూస్**

జిల్లా వ్యాప్తంగా ఆయా గ్రామాల లో కోతుల బెడద తీవ్ర రూపం ధాల్చుతుంది. ముఖ్యంగా ఉమ్మడి నిజామాబాద్ కామారెడ్డి జిల్లాలో కోతుల భాధ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ వున్నాయి. అధికంగా ఎల్లారెడ్డి, లింగంపేట్, నాగిరెడ్డిపేట్ మండలాల్లోని గ్రామాలలో కోతులు విపరీతంగా తమ సంతతిని పెంచుకుని, నానా రభస చేస్తున్న సంఘటనలు కోకొల్లలు. ప్రతి యేట ఈ మర్కటాల ధాటికి తట్టుకోలేక పలు గ్రామాల ప్రజలు వలస పోతున్న సందర్భాలు కూడా వున్నాయి. గ్రామాలలో ఉదయం లేచింది మొదలు రాత్రి పూట పడుకునే దాక ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేస్తూ ఆట పట్టిస్తున్నాయి. గుంపులు గుంపులుగా రోడ్ల వెంబడి తిరుగుతూ దారిన నడచి వెళ్ళే వారిని కూడా వదలడం లేదు. అనేక గ్రామాలలో వ్యవసాయ దారులు తమ జీవనోపాధి కోసం వ్యవసాయ పనులకు వెళ్లినా, కూరగాయలు, ఆకుకూరలు సాగు చేయడానికి సిద్ధం అయి విత్తనలు వేసినా, అవి మొలచి కాయలు పడే సందర్భములో కోతులు అక్కడికి చేరి ఆ కూరగాయలు, ఆకుకూరలను సుష్టుగా తింటున్నాయి. గ్రామాల్లో కాయలు తినడం, కోతకు వచ్చిన వడ్లు, మొక్క జొన్న కంకులు,చిరు ధాన్యాల పంటలు వేటిని వదలకుండా రుచి మరిగి ఆరగి స్తున్నాయి. వీనిని తరుముధామని ప్రయత్నం చేస్తే మాత్రం మీద పడి కరిచిన సంఘటనలు, మృత్యువాత పడిన సంధర్భాలు వున్నాయి. ఇంటి ముందు స్వచమయిన గాలి కోసం నాటిన చెట్ల మీద నివాసం ఏర్పాటు చేసుకొని రాతిరి వేళలో వింత అరుపులు చేస్తూ ప్రజలకు నిద్రాభంగం కల్గించడం జరు గుతుంది. నిత్యావసరాల వస్తువుల కోసం కిరాణ షాప్ వెళ్లి వచ్చే సమయం లో దారి కాచీ వాటిని లాగేసుకుని చెట్ల మీదికి పరుగులు పెడుతున్నాయి. పూరీ గుడిసెల మీద గడ్డిని తొలగించి అందులోనుండి ఇంటిలోకి దూరి వండిన అన్నం, పప్పులు, యేవి దొరికితే అవి తిని చిందర వందర చేస్తున్నాయి. పెంకుటి ఇళ్ల పరిస్థితి కూడా ఇంతే. చిన్న పిల్లలు మాత్రం ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని కాలం వెల్ల ధీస్థున్నారు. పిల్లల తల్లిదండ్రులు కూడా తమ వ్యవసాయ పనులకు వెల్లక చిన్న పిల్లలను పట్టుకుని ఇంటి దగ్గర కావలి కాస్తున్నారు. ఇంటి తలుపులు తీసి వుంటే అంతే సంగతులు. నేరుగా ఇంటి లోకి వచ్చి బెదిరించి వంట పాత్రలను పట్టుకొని చెట్ల మీదికి వెళ్లి తల దాచుకుంటున్నవి. వీటిని కొడితే ఆ భగవంతుడ్ని కొట్టినట్లుగా భావించి వీటి ఆగడాలు చూసి ఏమి అనలేక పోతున్నారు. ఆయా గ్రామ పంచాయితీ సిబ్బంది కోతుల నిర్మూలనకు కొండెంగలను తీసుకు వచ్చినా వాటిని కూడా తరుముతున్నాయి. ప్రభుత్వం స్పందించి కామారెడ్డి జిల్లాలో కోతులు వున్న గ్రామాలను గుర్తించి కోతులను పట్టే వారికి వాటిని పట్టే పని అప్పగించి దూరంలో గల అటవీ ప్రాంతంలో వదిలి పెట్టేలా చర్యలు తీసుకోవాలి అని ఆయా గ్రామాల రైతులు మరియు ఇంటి యజమానులు కోరుచున్నారు. కోతులు పట్టే వారికి జీవనోపాధి కల్గుతుంది. గ్రామాలలో పండ్ల మొక్కలు, పచ్చని కూరగాలు, ఆకు,కూరలు వుంటాయి. కాని గుంపులుగా బీభత్సం సృష్టించి ఆయా అందరికి అందుబాటులో తిరుగుతూ, గ్రామాల ప్రజలకు తీవ్ర స్థాయిలో ఇబ్బంది ని కల్గిస్తూ వున్నాయి. గుడిసెలు,గూనల ఇంట్లోకి మీది నుండి దూరి నిత్యావసర వస్తువులను, వండిన భోజన పధార్థాలను ఆరగిస్తూ వున్నాయి. వీని భాధ భరించ లేక అనేక గ్రామాలలో గుడిసెలు, పెంకుల ఇల్లు కూల గొట్టి అప్పు చేసి మరీ శ్లాబు ఇల్లు కట్టుకున్న సంధర్భాలు కోకొల్లలుగా ఉన్నాయి. అనేక గ్రామాలలో వీని జనాభా గ్రామ ప్రజల జనాభా కన్నా రెట్టింపయింది. చల్లని గాలి కోసం, నీడ కోసం పెంచుకున్న చెట్లను కూడా ప్రజలు కొట్టి వేస్తూ వున్నారు. కారణం ఆ చెట్ల మీద నే వుండి వింత ధ్వనులు చేస్తూ రభస చేయడం, ఒక వేళ తలుపులు తీయగానే యింటి లోకి దూరి ఇంటి కుటుంబ సభ్యులను బెదిరించడం. మీద పడి కొరకడం లాంటివి చేస్తూ వున్నాయి. ఇప్పటికయినా ప్రభుత్వం స్పందించి కోతులు వున్న గ్రామాలను సర్వే చేసి గ్రామ పంచాయితీ లకు ప్రత్యేక నిధులు కేటాయించి కోతులను పట్టే వారికి వానిని పట్టుకునే భాధ్యత ను అప్పగించి గ్రామాలలో కోతుల భాధ లేకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# వాహనాలకు ఇన్సూరెన్స్ తప్పనిసరి.. ఎంవిఐ వివేకానంద రెడ్డి.

**ఆర్మూర్ ప్రతినిధి, జూలై 20, సూర్య మేజర్ న్యూస్.**

వాహనదారులు తప్పనిసరిగా ఇన్సూరెన్స్ చేయించుకోవాలని ఆర్మూర్ ఎంవిఐ వివేకానంద రెడ్డి సూచించారు. వాహనాలకు ఇన్సూరెన్స్ లేకపోతే ప్రమాదాలు జరిగిన సందర్భంలో ఎదుటివారికి జీవిత బీమా వర్తించదని అన్నారు. దీంతో బాధితులు నష్టపోయే ప్రమాదం ఉంటుందని తెలిపారు. జూలై మూడవ తేదీన కమిషనర్ ద్వారా వచ్చిన ఆదేశాల మేరకు వాహనాల తనిఖీ నిర్వహిస్తామని చెప్పారు. ద్విచక్ర వాహనాలు, కార్లు తదితర వాహనాలకు తప్పనిసరిగా యజమానులు ఇన్సూరెన్స్ చేయించుకోవాలని అన్నారు. అధికారుల తనిఖీ సమయాల్లో ఇన్సూరెన్స్ లేకపోతే కొత్త చట్టం ప్రకారం మూడు నెలల జైలు శిక్షతో పాటు రెండు వేల జరిమానా ఉంటుందని అన్నారు. అదేవిధంగా రెండవసారి వాహనాలు పట్టుపడితే మూడు నెలల జైలు శిక్ష 4000 రూపాయల జరిమానా కట్టాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు.వాహనదారులు తమ వాహనాలకు ఇన్సూరెన్స్ ఉందో లేదో ముందే పరీక్షించుకోవాలని అన్నారు. వ్యక్తిగత ఇన్సూరెన్స్ ను సైతం చేయించుకునే అవకాశం ఉంటుందన్నారు. అలాగే డ్రైవింగ్ లైసెన్సులు లేకుండా వాహనాలు నడపరాదన్నారు. కొత్తగా వచ్చిన చట్టం ద్వారా మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు ఉంటాయన్నారు. తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా చూసుకునే బాధ్యత వారిపైనే ఉందని వివేకానంద రెడ్డి సూచించారు.



## మాటిచ్చాము..

# నిలబెట్టుకున్నాము...

**పిట్లం, జూలై 20, సూర్య మేజర్ న్యూస్**

మాటిచ్చి, నిలబెట్టుకున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని బోడ్ల బాలరాజు అన్నారు. ప్రజా పాలన రైతు రుణమాఫీ దేశ చరిత్రలో మరో మారు రైతును రాజుగా చేయాలని ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ రైతు రుణమాఫీ చేసి మాట నిలబెట్టుకుంది. ఆనాడు చెప్పాము ఈనాడు చెపుతున్నాము. రైతు బాంధవుడు, రైతు పక్షపాతి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి జుక్కల్ నియో జకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత రావు కి జుక్కల్ నియోజవర్గ రైతుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## చోరీ కేసులో తల్లి కూతుర్లకు

# 14 రోజుల రిమాండ్.....

**బిక్కనూర్, జూలై 20, సూర్య మేజర్ న్యూస్**

బస్సులలో ప్రయాణికుల వద్ద చోరీలకు పాల్పడుతున్న తల్లి కూతుర్లకు 14 రోజుల రిమాండ్ విధించినట్లు ఎస్సై సాయి కుమార్ చెప్పారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం రాత్రి హైదరాబాదు నుండి ఆర్మూర్ వెళ్తున్న బస్సులు కండక్టర్ నారాయణ వద్ద 65640 రూపాయలు, మరో ఇద్దరి ప్రయాణికుల వద్ద 8500 రూపాయలను చాకచక్యంగా తస్కరించడంతో ప్రయాణికులు 100కు కాల్ చేయగా వెంటనే ఎస్సై సాయి కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది బస్సును ఆపి తనిఖీలు నిర్వహించగా ఇద్దరూ అనుమానాస్పదంగా ఉన్న మహిళలను విచారించడంతో చోరీలకు పాల్పడ్డట్లు ఒప్పుకున్నారు. దీంతో వారిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి డబ్బులను రికవరీ చేసి అరెస్టు చేసి కోర్టుకు పంపగా కోర్టు 14 రోజుల రిమాండ్ విధిస్తూ తీర్పునిచ్చింది. ఈమెరకు నిందితులు సిరి గారి కవిత, బొంతల లక్ష్మీలను నిజామాబాద్ జైలుకు తరలించినట్లు ఎస్సై చెప్పారు.. హైదరాబాద్ కు చెందిన తల్లి కూతుర్ల పై గతంలో వివిధ పోలీస్ స్టేషన్లో కేసులు నమోదయాయని, ఇటీవల కామారెడ్డి పట్టణంలో ఇల్లు అద్దెకు తీసుకొని చోరీలకు పాల్పడుతున్నట్లు విచారణలో తేలింది అన్నారు.



సూర్య
ఆదివారం, 21 జూలై 2024

## వ్యక్తి అదృశ్యం.. పోలీస్ స్టేషన్లో కేసు నమోదు

బిచ్కుంద, జూలై 20, సూర్య మేజర్ న్యూస్



బిచ్కుంద మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని కత్గావ్ గ్రామానికి ఓ వ్యక్తి తన చెల్లెలి ఇంటికి వచ్చిన సందర్భంలో అదృశ్యమైనట్లు బిచ్కుంద ఎస్సై మోహన్ రెడ్డి తెలిపారు.. ఆయన వెల్లడించిన వివరాల మేరకు బాన్సువాడ కు చెందిన గాండ్ల సాయిలు అనే వ్యక్తి 05.07. 2024 న బిచ్కుంద మండల పరిధిలోని ఖత్గవ్ గ్రామానికీ చెందిన తన చెల్లెలి ఇంటికి వచ్చి 10.07.2024 న బయటకు వెళ్లి వస్తాను అని చెప్పి ఇంట్లో నుండి వెళ్లి తిరిగి రాకపోవటం తో అదృశ్యమైన వ్యక్తి అమ్మ గాండ్ల అంజవ్వ బిచ్కుంద పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

## సోయా పంటను పరిశీలించిన ఏవో

సదాశివనగర్, జూలై 20, సూర్య మేజర్ న్యూస్

సదాశివనగర్ మండలంలోని తిమ్మాజీ వాడి గ్రామానికి చెందిన రైతు మోతీరాం సోయా పంటను శనివారం ఏవో ప్రజా ప్రతి పరిశీలించారు. సోయాలో తెల్ల దోమ వల్ల పసుపుపచ్చ వైరస్ తెగుళ్లు సోకుతున్నాయని నివారణకు థైమిటాక్సిన్ మందులను పిచికారి చేసుకోవాలని తెలిపారు. అలాగే పచ్చని జిగురు అట్టలను పెట్టుకోవాలని సూచించారు.



## బిజెపి జాతీయ నాయకులను కలిసిన జిల్లా నేతలు.

ఆర్మూర్ ప్రతినిధి, జూలై 20, సూర్య మేజర్ న్యూస్.



బిజెపి జాతీయ సంఘటన ప్రధాన కార్యదర్శి బిఎల్ సంతోష్ ను నిజామాబాద్ బిజెపి నేతలు ఢిల్లీలో కలిశారు. నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి నిజామాబాద్, జగిత్యాల జిల్లాల పార్టీ అధ్యక్షులు దినేష్ కులాచారి, మారేపల్లి సత్యనారాయణ తదితరులు కలిశారు. ఈ సందర్భంగా పార్టీ అభివృద్ధి కోసం అనుసరించాల్సిన విధానాలపై చర్చించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జాతీయ నాయకులు సూచించినట్లు తెలిపారు.

## శీల దీక్షిత్ కు వర్ధంతి ఘటిస్తున్న ఎమ్మెల్యే...

పిట్లం, జూలై 20, సూర్య మేజర్ న్యూస్



కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి శిలా దీక్షిత్ చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు అందించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## సీఎం ఆర్ యఫ్ చెక్కుల పంపిణీ చేసిన కామారెడ్డి ఎమ్మెల్యే.



కామారెడ్డి జిల్లా ప్రతినిధి
జూలై 20, సూర్య మేజర్ న్యూస్

కామారెడ్డి నియోజకవర్గ పరిధిలో ముఖ్య మంత్రి సహాయ నిది సీఎం ఆర్ యఫ్ కింద దరఖాస్తు చేసుకున్న వారిలో అసెంబ్లీ ఎన్నికల అనంతరం మొదట దరఖాస్తు చేసుకున్న 35 మందికి చెక్కులు కామారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్దిదారులకు శాసనసభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి పంపిణీ చేయటం జరిగింది. ఈ సందర్భంగా వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ., తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసిన తరువాత తన కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్న వారిలో 35 మందికి మొదటి విడతగా చెక్కులు వచ్చాయని అన్నారు. ఎలాంటి పైరవీలు లేకుండా దరఖాస్తు చేసుకునే వారు నేరుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అన్ని పత్రాలు అందజేస్తే సాధ్యమైనంత వరకు ప్రభుత్వం నుండి, ముఖ్య మంత్రి సహాయ నిధి నిండి డబ్బులు వచ్చే విధంగా ప్రయత్నం చేస్తానని అన్నారు. ఇక పై వచ్చే సీఎం ఆర్ యఫ్ చెక్కులను మండలాల వారీగా వచ్చి మండల కేంద్రాల్లో ఇస్తామని అన్నారు.

## పాము కాటుకు గురైన మహిళను రక్షించిన 108 సిబ్బంది.





లింగంపేట్, జూలై 20, సూర్య మేజర్ న్యూస్

లింగంపేట్ మండలంలోని లింగంపల్లి తండా కి చెందిన జీరి (45) అనే మహిళ శనివారం ఉదయం పాము కాటుకు గురికాగా, వెంటనే కుటుంబ సభ్యులు గమనించి 108 సిబ్బందికి సమాచారం అందించారు. సకాలంలో స్పందించిన 108 సిబ్బంది ఆ మహిళకు ప్రథమ చికిత్స చేసి, తదుపరి వైద్య సేవల నిమిత్తం కామారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దీంతో ఆమెకు ప్రాణపాయం తప్పింది. ఈ సందర్భంగా 108 సిబ్బంది ఈఎంటి సత్యం పైలట్, అబ్దుల్ మోయిన్ లను కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అభినందించారు.

## సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించాలి



బిక్కనూర్ , జూలై 20, సూర్య మేజర్ న్యూస్

భారతీయ సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించాలని, జిల్లా విద్యాధికారి రాజు సూచించారు. మండలంలో తిప్పాపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం వ్యాస మహర్షి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయులను ఆయన సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన సనాతన ధర్మాన్ని అనుసరించి భారతమాతను జగద్గురువుగా నిలపాలని ఆయన కోరారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న తపస్ జిల్లా శాఖ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా వనరుల అధికారి ఎల్లయ్య, తపస్ జిల్లా అధ్యక్షుడు రాఘవ రెడ్డి,, పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాదగిరి, ఉపాధ్యాయులు ప్రమోద్, తపస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో మహిళలకు అత్యున్నత గౌరవ విలువలు ఉన్నాయి.

## శ్రీ శక్తి ఒక మహాశక్తి తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జె శ్రీనివాసరావు






**కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, జూలై 20**

దేశంలో మహిళలు అత్యంత గౌరవప్రదమైనటువంటి స్థాయిలో ఉన్నారని శ్రీ శక్తి ఒక మహిళా శక్తిగా ఎదగాలని న్యాయ సేవ సంస్థ ఆధ్వర్యంలో మహిళా సాధికారత న్యాయం చట్టాలపై అవగాహన చేస్తూ చైతన్య కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలంగాణ న్యాయమూర్తి జె శ్రీనివాస్ రావు అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో కళాభారతిలో ఏర్పాటు చేసిన ఐసిడిఎస్ న్యాయ సేవ సంస్థ ఆధ్వర్యంలో మహిళా సాధికారత న్యాయం చట్టాలపై అవగాహన కార్య క్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ., సమాజంలో మహిళలు విద్యార్థిని చట్టాలు న్యాయం మహిళలపై హింస విషయాల్లో పూర్తిగా అవగాహన ఉండాలన్నారు. ప్రభుత్వాలు అర్హులైన ప్రజలకు ఉచిత న్యాయ సేవ సేవలను గ్రామ మండల జిల్లా స్థాయిలో అందజేస్తున్న అన్నారు. ఆశా వర్కర్లు, అంగన్వాడీలు గ్రామాలలో మహిళలకు అవసరం అయిన న్యాయం సేవలు అందేలా బాధితులకు మార్గం చూపాలన్నారు. ఖర్చు లేకుండా ఫీజులు లేకుండా న్యాయ సేవా సంస్థలు న్యాయం పొందవచ్చని ఆయన తెలిపారు .తెలంగాణ సమాజంలో ప్రజలు తమ సమస్యలు బయటకు చెప్పుకోవడానికి ఇష్టపడరన్నారు. ఆరోగ్య సమస్యలను బయట వారికి చెప్పుకోకుంటే ఆరోగ్య సమస్యలతో నష్టం జరుగుతుందని సమస్యలు చెప్పుకోలేక పోతే తీరని నష్టం జరుగుతుందని ఆయన అన్నారు. న్యాయం చట్టం ముందు అందరు సమానులే తెలిపారు. కుల మత భాషా ప్రాంత వేద భేదాలు లేని సమాజం ఉండాలన్నారు. సమాన పనికి సమాన వేతనం ఉండాలన్నారు. పనిచేసే కేంద్రాల్లో లైంగిక వేధింపులు జరిగితే కఠిన చట్టాలు ఉన్నాయని మనం మంచి మార్గంలో వెళ్తూ ఇతరులకు మంచి మార్గం చూపాలని ఆయన తెలిపారు అందరికీ విద్యా హక్కు చట్టం గూర్చి తెలుపాలన్నారు. మహిళలు విద్యార్థులు ఆశావ కార్యకర్తలు అంగన్వాడీలు జిల్లాలు ఉన్నత స్థానంలో ఉండడానికి కృషి చేయాలని సూచించారు విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. రోజుకు 16 గంటలు చదివితేనే కలెక్టర్ అవుతారని హైకోర్టు జడ్జి సూచించారు. విద్యార్థులు అధిక కాలం సెల్ఫోన్తో గడుపుతూ నష్టపోతున్నారని సెల్ఫోన్లతో మంచి చెడు సమానంగా ఉన్నాయన్నారు. సమయాన్ని వృధా చేయవద్దని యువత విద్యార్థులకు సూచించారు క్రమంలో జిల్లా న్యాయస్థానం జడ్జి వరప్రసాద్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్ నాయక్ జడ్జ్ నాగరాణి , కలెక్టర్ ఆశిష్ సన్మానం జిల్లా ఎస్పీ సింధు శర్మ, అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్, న్యాయవాదులు, శ్యామగోపాల్,జగన్నాధం, వి ఎల్. నర్సింహారెడ్డి, రమేష్ చంద్,కాసర్ల శ్రీనివాస్, ఎం.ఏ సలీం న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్






**కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, జూలై 20**

కామారెడ్డి మున్సిపల్ పరిధిలో పట్టణంలోని అశోక్ నగర్ మెయిన్ రోడ్ లో 17, 40, 15 ఆయా సంబంధించిన వార్డ్ లలో రోడ్డులో ఉన్న డ్రైనేజీ క్లీనింగ్ పనులను మున్సిపల్ చైర్ పర్సన్ హిందూ ప్రియా దగ్గరుండి పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం హిందూ ప్రియా., మాట్లాడుతూ ఈమెరకు 20 మంది కార్మికుల బృందంతో రోడ్లను మురికి కాలువలను శుభ్రం చేయించామని ఈ పనులను మున్సిపల్ అధికారులకు ఎప్పటికప్పుడు శుభ్రత చేస్తూ ఉండాలని మున్సిపల్ సిబ్బందికి ఆదేశించారు. పరిశుద్ధ నిర్వహణకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నామని ఆమె అన్నారు క్లీనింగ్ కొరకు పెట్టడం జరిగిందని మున్సిపల్ చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుజాత వార్డ్ కౌన్సిలర్లు భాస్కర్ గౌడ్ చాట్ల వంశీ వనిత రామ్మోహన్రావు పాత శివ కృష్ణమూర్తి మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి మొక్కల పంపిణీ.



**ఎడపల్లి, జూలై 20, సూర్య మేజర్ న్యూస్**

ఎడపల్లి మండల కేంద్రంలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ కార్యదర్శి నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటికి మొక్కలు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., పర్యావరణం పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, దాంట్లో భాగంగా మొక్కలు నాటి సంరక్షణ సంరక్షించాల్సిన బాధ్యత తీసుకోవాలని అయన కోరారు.

# బీజేవైఎం ఆధ్వర్యంలో నిర్వహించిన మహాధర్నా

## కార్యక్రమనికి తరలివెల్లిన బీజేవైఎం జిల్లా అధ్యక్షులు నంది వేణు.

**కామారెడ్డి రూరల్, సూర్య మేజర్ న్యూస్, జూలై 20**

తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం మెయిన్స్ లో 1:100 నిష్పత్తిలో ఎంపిక చేయాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే పరిష్కరించాలనించాలని డిమాండ్ చేస్తూ నిరుద్యోగులకు మద్దతుగా ఎల్లపుడు బీజేవైఎం అండగా ఉంటుందని బీజేవైఎం జిల్లా అధ్యక్షులు నంది వేణు పేర్కొన్నారు.



ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా నాయకులు ప్రభాకర్ రావు, లింగం, నరేష్, రాజ శేఖర్, భరత్, సతీష్, కళ్యాణ్, సత్యం, సాయి, రాజ్ గోపాల్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఏవైనా సమస్యలు ఉంటే రైతులు ఏవోకు ఫిర్యాదు చేయాలి.

**ఎడపల్లి, జులై 20, సూర్య మేజర్ న్యూస్**



ఎడపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం రైతులతో జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., రైతు రుణమాఫీ అందిందాని రైతులని అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలుంటే రైతులు నేరుగా సంబంధిత ఏవో అధికారికి రైతు వేదికలో ఫిర్యాదు చేయాల్సిందిగా కోరారు. అనంతరం గ్రామంలో రుణమాఫీ పొందిన జొగ్గరి మోహన్, శోభ రుణమాఫీ పొందిన రైతుల ఇంటికి వెళ్లి, నేరుగా వారికి ఎంత రుణమాఫీ జరిగింది, ఎలా ఫీలవుతున్నారని అని అడగడంతో ఉద్వేగంతో వారు ఉప్పొంగిపోయి కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనితీరును కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సిద్ధిరామేశ్వర్, ఏఈఓ జ్యోతి , తదితరులున్నారు.